# రైతుల కోసం యూరియా అందుబాటులో ఉంచాలి

### – జిల్లా కలెక్టర్ కర్ణన్

**శాలిగౌరారం సెప్టెంబర్(మనం న్యూస్):** రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని నల్గొండ జిల్లా కర్ణన్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం లోని పిఎసిఎస్ లో ఉంచబడిన యూరియా ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియాతోపాటు కాంప్లెక్స్ ఎరువులను కూడా అందుబాటులో రైతుల కోసం ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అక్కడ ఉన్న రైతులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం తహసిల్దార్ బి పాల్ సింగ్, ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య,



మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి, పిఎసిఎస్ సీఈవో నిమ్మల ఆంజనేయులు పాల్గొన్నారు




# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 13 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 7


# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కాగా చేయాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి సంఘం నాయకులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో ఈనెల 18 న వినాయక చవితి పండుగ, 27 న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను సమీక్షిస్తూ పండుగ సందర్భంగా మండపాల వద్ద పారిశుధ్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద అగ్నిమాపక ప్రమాదాలు జరగకుండా అగ్రిమాపక ఏర్పాట్లు పరిశీలించాలని, కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని జిల్లా అగ్నిమాపక అధికారికి సూచించారు. నిమజ్జనం సంబంధించి భువనగిరి పట్టణంలో నిర్దేశించిన పాయింట్లు వద్ద పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని మున్సిపల్ కమిషనరుకు, నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు, నిమజ్జన పాయింట్లు వద్ద గజగతగాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రానికి అందించాలని మత్స్య శాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు, ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద, అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుగానే వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని, తద్వారా మండపాల వద్ద ఏర్పాట్లు, క్రేన్ ఏర్పాట్లకు సులువుగా ఉంటుందని తెలిపారు. పండుగకు ముందుగా పెద్ద విగ్రహాలను తీసుకొచ్చేముందు పోలీసు వారికి చెబితే మేము కూడా టోల్గేట్ తదితర ప్రాంతాలలో జాగ్రత్తగా ట్రాన్స్పోర్ట్ చేసే విషయంలో, మండపాలలో ప్రతిష్టించే సమయంలో పోలీసు శాఖ సహాయపడుతుందని తెలిపారు. అలాగే మండపాల వద్ద ప్రతి రోజు ఒకరు రాత్రిపూట ఉండేలా చూడాలని, అలా అయితే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చని, షిఫ్ట్ ప్రకారం ఒకరిని ఉండేలా చూడాలని కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. విగ్రహాల వద్ద డెకరేషన్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాలు రోడ్డు మీదకు రాకుండా చూడాలని, అలాగే రోడ్లను త్రవ్వకుండా



చూడాలని, హాస్పిటల్స్ , పాఠశాలల వద్ద ఉండే మండపాలలో ఎక్కువ శబ్దాలతో సౌండ్ సిస్టం ఉండకుండా మీకు మీరే నియంత్రించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనం రోజున రాత్రి 12 లోగా నిమజ్జనం పూర్తి చేసేలా అందరి సహకార, సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ రెవెన్యూ అడిషనల్ ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి జగన్నాథరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి సఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

### – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**హుజూర్‌నగర్,సెప్టెంబర్12,మనంన్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి పటిష్ట బందోబస్త్ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంట్రావు అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో వసతుల గురించి డివిజన్లోని తహశీల్దార్‌లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ..... తహశీల్దార్లు, ఎంపీడీవో, స్టేషన్ హౌస్ అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యల ప్రకారం సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వాహణలో రూట్‌మ్యాప్ పక్కాగా ఉండాలని, అక్రమ రవాణా నిరోధం, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు, ఎన్నికల నిబంధనల అమలు, తదితర అంశాలపై వివరించారు. అనంతరం మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు ఎస్పీ శ్రీనివాస్‌రావు, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, కోదాడ డీఎస్పీ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టు

### – తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాదే



**హుజూర్‌నగర్,సెప్టెంబర్12, మనంన్యూస్:** హుజూర్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ కేసుల పరిష్కారంకై జిల్లా కేంద్రంలో ఉన్న కోర్టులకు వెళ్ళుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాదే అన్నారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో వర్చువల్‌గా కోర్టును ప్రారంభించిన అనంతరం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.... పెండింగ్ కేసుల బారాన్ని తగ్గించడానికి కోర్టుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు అదనపు జిల్లా కోర్టు ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 9న నిర్వహించిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 10వేల కేసులు రాజీ అవుతాయని భావించగా 18వేల కేసులు రాజీ కావడంతో రాష్ట్రస్థాయిలోనే 7వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ విషయంలో సూర్యపేట జిల్లా న్యాయమూర్తులను, న్యాయవాదులను, పోలీసు సిబ్బందిని అభినందించారు. కోదాడ పట్టణంలో 4కోర్టుల భవన నిర్మాణానికి త్వరలో భూపూజ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, సూర్యపేట పోర్టు పోలియో జడ్జి జస్టిస్ శ్రీ సుధా, జస్టిస్ సృజన, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్, సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్, కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్, ఏఎస్పీ శ్రీనివాస్‌రావు, డిఎస్పీ ప్రకాష్, సీఐ రామలింగారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, 7మండలాల ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఏపూర్ గ్రామాన్ని సందర్శించిన ఉత్తర్‌ప్రదేశ్ అధికారులు



**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 12 మనం న్యూస్:** మండల పరిధిలోని ఏపూర్ గ్రామం ఇటీవల జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా మహిళా విభాగంలో అవార్డును గెలుచుకోవడంతో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంనుండి పంచాయితీ రాజ్ అధికారులు, గ్రామపంచాయితీ సర్పంచ్‌లు మంగళవారం ఏపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అవార్డు రావడానికి ఏ విధంగా కృషి చేశారోనని గ్రామ పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్‌లను అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటుగా గ్రామంలో మహిళల కొరకు చేసిన అభివృద్ధి పనులు, ఆర్థికంగా ఎలా స్వయం సమృద్ధి సాధించారో అధికారులకు వివరించడం జరిగింది. మహిళా సాధికారత కోసం మహిళల ఆరోగ్యం, రాజకీయ అవగాహన వంటి కార్యక్రమాలపై మహిళలకుగ్రామ పంచాయితీ ద్వారా అవకాశాలను కల్పించామని, సర్పంచ్ తెలియజేశారు. అనంతరం గ్రామ విధుల్లో కలియతిరుగుతూ, మహిళా పార్క్, అంగన్‌వాడి సెంటర్, వ్యాయమశాల, చిల్డ్రన్స్ పార్క్, హెల్త్ సబ్ సెంటర్, వైకుంఠ దామం, నర్సరీ, సెగ్రిరిగేషన్ చేపట్టిన అభివృద్ధి పనులు అద్భుతంగా ఉన్నాయని యూపి అధికారులు కొనియడారు. అలాగే ప్రతి సంవత్సరం ఇంటింటికి ఆరు మొక్కల ప్రక్రియ గురించి తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్, డిపిఓ యాదయ్య, డిఎల్‌పిఓ సాంబిరెడ్డి, ఎంపిడిఓ మల్సూర్ నాయక్, సర్పంచ్ సానబోయిన రజిత, మండల పంచాయితీ అధికారి సుధాకర్, కార్యదర్శి ఉమా, మహిళా సంక్షేమఅధికారి జ్యోతి పద్మా తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 12 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై క్లీనింగ్ క్యాంపెయిన్ ఈ నెల 17న పాఠశాల విద్యార్థులతో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, కౌన్సిలర్‌లు తాహెర్ పాషా, యాదగిరి, శ్రీనివాస్, ఆర్ఐ శివరామ్‌రెడ్డి, పెద్దిరెడ్డి గణేష్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణగా ఎంపీవో దారా శ్రీనివాస్



**నాగారం, సెప్టెంబర్12(మనం న్యూస్):** ఆర్పిత సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ 22వల వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా నాగారం మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా పని చేయుచున్న దారా శ్రీనివాస్‌కు సాహిత్యం విభాగంలో చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఛైర్మన్, మాజీ ఎంపీ డా.సముద్రాల వేణుగోపాలచారి, బీసీ కమీషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం, కృష్ణమోహన్‌రావు మరియు బి. లక్ష్మీకాంతం ఐఏఎస్ (రిటైర్డ్) గారి చేతుల మీదుగా వారికి బెస్ట్ సిటిజన్ ఆఫ్ తెలంగాణ అవార్డును ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నవలా రచయిత్రి డా కేవీ కృష్ణకుమారి, ప్రముఖ చిత్రదర్శకులు శివనాగు, డా. ఎం. ప్రభాకర్, ఓఎస్‌డి సెక్రటేరియేట్ అమరావతి మరియు కార్యక్రమం నిర్వహకులు డా. గనగళ్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అనంతరం ఆదర్శపాఠశాలలో మాదిరి ఎన్నికలు



**తిరుమలగిరి సెప్టెంబర్ 12 మనం న్యూస్:** పట్టణంలోని అనంతారం ఆదర్శపాఠశాలలో మాదిరి ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాల్‌రాజ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఎన్నికల పట్ల అవగాహన పెంచుకోవాలని వారం రోజుల పాటు ఎన్నికలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించుటకు విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, సహాయ పోలీంగ్ ఆఫీసర్లు, పోలీంగ్ ఏజెంటుగా ఎన్నికైన బాధ్యతలు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. పోటీ చేసిన విద్యార్థులు గెలుపొందడానికి ప్రచార ప్రసంగాలతో ఆకట్టుకున్నాయి. ఈ ఎన్నికలకు రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులు జానయ్య, సంజీవ్‌కుమార్, హేమలతలు వ్యవహరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**నడిగుడెం సెప్టెంబర్ 12 మనం న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు అన్నారు. మం గళవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఎస్‌జిఎఫ్ పాఠశాలల క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ...... ఆటల ద్వారా శారీరకంగా, మానసికంగా విద్యార్థులు దృఢంగా తయారవుతారని, విద్యార్థులలోని నైపుణ్యాన్ని క్రీడలద్వారా వెలికితీయవచ్చునని పేర్కొన్నారు. దీంతోపాటు క్రీడ ల కోటాలో ఉద్యోగ ఉపాధి అవకశాలు సైతం ఎక్కువగా ఉంటాయని, అంతకు మించి ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డెం వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వర్రావు, సరళాదేవి, సునీత, శైలజ, వెంకటేశ్, నాగన్న, కరుణాకర్, వీరేషం, సుధారాణి, హరిష్, కర్మిష్మ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నివారించాలని ర్యాలీ




**తిరుమలగిరి సెప్టెంబర్ 12 మనం న్యూస్:** ప్లాస్టిక్‌ను నివారించాలని శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని సిద్ధి సముద్రం తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మంగళవారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.... విద్యార్థులు తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకం వల్ల వాతవరణ కాలుష్యం దెబ్బతింటుందని తెలియజేయాలని, వాడి పడేసిన ప్లాస్టిక్ భూమిలో కరిగిపోకుండా ఉండి భూసారాన్ని దెబ్బతిస్తుందని, దీనికి బదులు గోనే సంచులు ఉపయోగించుకోవాలని, కూరగాయాలు, అల్పహారాలకు, ఎలాంటి చిన్న అవసరమున్న ప్లాస్టిక్ వాడకం జరుగుతుందని, దీనిని నివారించేందుకే ప్రతి ఒక్కరింట్లో ఏ సరుకులు తీసుకోవడానికి బయటకు వెళ్లిన గోనే సంచులు ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ర్యాలీలో ఆ సంఘం అధ్యక్షుడు దేవేందర్‌నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్య క్లీనిక్ ప్రారంభం

**.బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజేపి నాయకులు**
**.ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**
**ఆరోగ్య మహిళ క్లీనిక్‌ను ప్రారంభించిని ఎమ్మెల్యే కూసుకుంట్ల**

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 12, మనం న్యూస్ :** మహిళల ఆరోగ్యంగా బాగుండాలనే ఉదేశంతోనే తెలంగాణ ప్రభుత్వం సమగ్ర మహిళ ఆరోగ్య పథకం రూపోందించారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి మహిళ క్లీనిక్‌ను అందుబాటులోకి తీసుకోచ్చిందన్నారు. ఈ మహిళ క్లీనిక్‌లో డయాగ్నోస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, కుటుంబ నియంత్రణ,ఋతుస్రావ సమస్యల నిర్వహణ, మెనోపాజ్ నిర్వహణ, లైంగిక వ్యాదుల నిర్వహణ, శరీర బరువు నిర్వహణ వంటి వ్యాదుల పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు నిరంతరం అందజేసి ఫాలోఆప్ సేవలు అందించబడుతాయని అని వయస్సులలో గల మహిళలకు 8 రకాల సర్వీస్ ప్యాకేజీలు ఎల్లవేళల అందుబాటులో వుంటుందని అన్నారు. ఈ వైద్య సేవలను మహిళలందరు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి వీరమల్ల బానుమతి వెంకటేశ్, పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి గాలయ్య, అల్లందేవిచేర్వు సర్పంచ్ సుర్వి యాదయ్య, డాక్టర్లు యశోధ, జోష్న, రవిన, చంద్రశేఖర్, వసంత కుమార్, ఈస్తార్‌రాణి, లక్ష్మి, పుష్పా, జోష్న, హనుమంత్‌రెడ్డి, వెంకట్‌రమణ, పిహెచ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ ఎస్ పార్టీలో చేరికలు:** మండల కేంద్రానికి చెందిన 6వ వార్డు సభ్యులు ఎర్రోల్ల వసంత వెంకటేశం, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాకారం నాగరాజు, ఉప్పరగోని వీరేశం, భూపని నర్సింహ్మలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమాక్షంలో బిఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, జేడ్పిటీసి భానుమతి వెంకటేశ్, సర్పంచ్‌లు, మండల శాఖ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో కాషాయ జెండా ఎగురుతుంది

**తిరుమలగిరి, సెప్టెంబర్12(మనం న్యూస్):**



తుంగతుర్తి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వై. దీన్‌దయాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు స్థానికేతర్లే ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని అందుకే అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇప్పటి వరకు శాసనసభ్యులలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు మినాయిస్తే ఎప్పుడ కూడా స్థానికేతరులు ఎన్నిక కావడం మూలంగా ఎవరు ఈప్రాంత అభివృద్ధి కోసం పాటుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సంకినేని వెంకటేశ్వర్‌రావు హయంలో ఉన్న అభివృద్ధి మాత్రమే కనపడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానికుడైన బీజేపీ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య బీజేపీ అభ్యర్థిగా నిలబడుతున్నారని ప్రజలు స్థానికులకు పట్టం కట్టడానికి నిర్ణయించుకున్నారని చెప్పారు. ఇంత వరకు ఏపార్టీ కూడా స్థానికులకు టికెట్ ఇవ్వటం లేదని రిజర్వేషన్ ఉద్దేశం దెబ్బతింటుందని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని చెప్పారు. రోడ్లు, పాఠశాలల పరిస్థితి అధ్వానంగా తయారయ్యిందని ఆవేధన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు ఏశాఖ అధికారులు కూడా బాధ్యతాయుగంగా పనిచేయడం లేదని చెప్పారు.

## ఆది వరాహ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో హుండి లెక్కింపు

**హుజూర్‌నగర్,సెప్టెంబర్12,మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ్ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిగింది. మొత్తం హుండీ లెక్కింపు ద్వారా రూ. 34వేల 499ల ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం మిర్యాలగూడ డివిజన్ పరిశీలకు రమేష్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కుశేల్, ఆకుల గుర్వయ్య, బండ్ల పవన్‌కుమార్, ఆలయ సిబ్బంది గోవింద్‌రెడ్డి, కిరణ్, రమేష్, ఉపేందర్,గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# టెట్ అర్హత పరీక్షను పూర్తి అవగాహనతో విజయవంతంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**




**భువనగిరి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** టెట్ ఉపాధ్యాయ అర్హత పరీక్షను పూర్తి అవగాహనతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి లతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు, హాల్ సూపరింటెండెంట్లతో టెట్ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఏర్పాట్లను ముందు రోజే పరిశీలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల లోనికి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని, ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల తరలింపును ఎలాంటి నిర్లక్ష్యం వ వి ా ం చ క ు ం డా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పూర్తిస్థాయి బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ ఏర్పాట్లతో పాటు వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ప్రతి గదికి 24 మంది అభ్యర్థులు ఉండేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి పరీక్ష నిర్వహించే విధానం, సీటింగ్ విధానం, ప్రశ్న పత్రాల పంపిణీ, వివిధ స్థాయిలలో అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వివరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నధానం



**తిరుమలగిరి సెప్టెంబర్ 12 మనం న్యూస్:** పట్టణంలోని ఆదర్శనగర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మందడిపద్మారెడ్డి, రామచంద్రర్‌గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంబాన్ని బైక్ డీ కొని యువకుని మృతి



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 12 మనం న్యూస్:** విద్యుత్ స్తంబానికి బైక్ డీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... పోట్లపహడ్ గ్రామానికి చెందిన చిట్యాల రఘు(19) అనే యువకుడు తన సొంత పని నిమిత్తం అన్నారం బిడ్జీ మీదుగా వెళుతుండగా బైక్‌ను అతివేగంగా నడుపుతూ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నున్న మూలమలుపు నందుగల స్తంబానికి బలంగా డీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో అక్కడే ఉన్న కొందరు స్థానికులు 108 సహాయంతో సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై తల్లి రాణి పిర్యాధు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎఎస్సై వెంకటరత్నం తెలిపారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం అందించిన శ్రీకాంత్ రెడ్డి..

**– కృతజ్ఞతలు తెలిపిన శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశం..**



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్వచ్ఛందంగా ప్రవాస భారతీయులు, ఆత్మకూరు గ్రామ ముద్దు బిడ్డ తుమ్మల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం లక్ష రూపాయల విరాళం అందించారు. శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తవిటి వెంకటేశ్వర్లు, మొల్గూరి రాజు, తొండల అనిల్ కుమార్, కోరే మహేష్, నాతి వినయ్, లోడి మహేష్, లోడి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ అన్నదాన సత్రంకు ఓజో ఫౌండేషన్ చేయూత



**హుజూర్‌నగర్,సెప్టెంబర్12,మనంన్యూస్:** మట్టపల్లిలో నిర్మంచబోతున్న గిరిజన ప్రజల చిరకాల కాంక్ష అయిన సేవాలాల్ మట్టపల్లి అన్నదాన సత్రంకు ప్రహరీగోడ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అందిస్తానని తనని కలిసి గిరిజన సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. అనంతరం సేవాలాల్ మట్టపల్లి అన్నదాన సత్రకమిటీ ఆధ్వర్యంలో పిల్లుట్ల రఘుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యజ్ఞంలో ప్రతిఒక్కరూ పాలు పంచుకోవాలని, ఎవరికి చేతనైన సహాయం వారు చేసి అన్నదాన సత్రం నిర్మాణం త్వరగా జరిగే విధంగా ప్రతిఒక్కరూ సహాయసహ కారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, మట్టపల్లి సత్ర నిర్మాణ కమిటీ చైర్మన్ బానోత్ జగన్‌నాయక్, న్యాయవాది నగేష్ రాథోడ్, బాణావత్ వెంకటేశ్వర్లునాయక్, మాళవత్ భీముడునాయక్, భూక్యా నాగరాజునాయక్, డా. జిలేంద్రుడు, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్, నాగేంద్రనాయక్, అడవిరాముడు, పాల్గొన్నారు.

# నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్12(మనం న్యూస్):** ఇటీవల కురిసన ఆకాల వడగళ్ల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సూర్యాపేట జిల్లా సీపీఎం కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై రైతులు, సీపీఎం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే రైతులకు నష్ట పరిహారం చెల్లించాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు యాకలక్ష్మి, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ దేవరకొండ బాలయ్య, వినయ్‌యాదవ్, శిగ వెంకన్న, రవి, శ్రీను, శ్రీకాంత్, విజయ్, మనోజ్, ఖమ్మంపాటి జానయ్య, గైగుళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో కిలానగర్ కు చెందిన పబ్బు శారద ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి పైళ్ళ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, వలిగొండ పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధరి రాములు, ఐటిపాముల సత్యనారాయణ, మండల బీసీ నాయకులు ఐటిపాముల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు పలుసం రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసుల మధుసూదన్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పబ్బు స్వామి గౌడ్, సోమనబోయిన రమేష్, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్, మత్స్య గిరి గుట్ట మాజీ డైరెక్టర్ పోలేపాక బిక్షపతి, బల్గురి నరేష్ రెడ్డి, కనకల కృష్ణయ్య, పబ్బు శ్రీరాములు, పబ్బు జనార్ధన్, రఘువీరు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్సై నాగరాజు



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** మంగళవారం రోజున గణేష్ ఉత్సవాల కమిటీ ఆర్గనైజర్ లతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ డి నాగరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గణేష్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, అలానే పండుగను సంప్రదాయ పద్దతిలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. అలాగే డిజేలకు ఎలాంటి పరిమిషన్ లేదని, గణేష్ ఉరిగేంపు సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ ఆర్గనైజర్లు బాధ్యత వహించాలని ఆయన తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** మొదుగుకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మామిడి రవీందర్ రెడ్డి మరియు నర్సింహరెడ్డిల తండ్రి మామిడి రాంరెడ్డి అంత్యక్రియలకు ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలు హాజరై బీర్లా ఫౌండేషన్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థికసహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లలిత మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిధ్దులు గౌడ్, బిసి సెల్ అధ్యక్షుడు కట్టెకోల హన్మంతు గౌడ్, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, తండ శ్రీ శైలం గౌడ్, గ్రామాశాఖ అధ్యక్షులు సోలిపురం ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– మహిళా క్లినిక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పైళ్ల, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**వలిగొండ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ఆరోగ్యం పట్ల మహిళలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా క్లినిక్ ను కలెక్టర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ టి. వినయ కృష్ణా రెడ్డి మరియు జిల్లా వైద్యాధికారి డా.కె మల్లికార్జున్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యమని ప్రతి మంగళవారం మండల పరిధిలోని అందరు మహిళలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రాణపాయం నుంచి రక్షించు కావచ్చునని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. కె మల్లికార్జున్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఆరు పి హెచ్ సి లు గుండాల, బీబీనగర్, పోచంపల్లి, నారాయణపురం వలిగొండ, యాదగిరి గుట్టలలో ఆరోగ్య మహిళ క్లినిక్ లు అందుబాటులోనికి వచ్చాయని, 30 సం. దాటిన ప్రతి మహిళా ఈ కేంద్రాలలో ఆరోగ్య పరీక్ష చేసుకోవాలని సూచిస్తూ తెలియని ఎన్నో ఆరోగ్య సమస్యలతో భాదపడుతారని ముందస్తుగా గుర్తించి ప్రతి మహిళకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు పొందాలని ముఖ్యంగా ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ లను ముందుగా గుర్తించి వైద్యము పొందితే నయమైపోతుందని ప్రతి మహిళ పరీక్షలు చేయించుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , జడ్పిటిసి వాకటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసి పల్సం రమేష్, ఎంపీటీసీ బాగ్యమ్మ, ఎంపీటీసీ యశోద, మండల పరిధిలోని గ్రామ సర్పంచులు వైద్యాధికారులు డా. సుమన్ కళ్యాణ్ డా.జ్యోతి, డా. జుబేదా, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**త్రిపురారం, సెప్టెంబర్ 12 మనం న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ కుమారుడు వెంకట్ ఆర్థిక సాయం బద్రి వెంకన్న గారి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురి పూర్తిగా కాలిపోయినది. వారిని, వారి కుటుంసభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరయ్య, యాదయ్య, సైదులు, కోటేష్, శంకర్, సంతోష్, రాజు, మహేశ్, నాని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడమే యువజన కాంగ్రెస్ లక్ష్యం



**త్రిపురారం, సెప్టెంబర్ 12 మనం న్యూస్:** మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడమే యువజన కాంగ్రెస్ లక్ష్యం – గౌని రాజా రమేష్ యాదవ్.లి నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలంలో ఈరోజు డోర్ టు డోర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం చేస్తూ రైతు డిక్లరేషన్ నిరుద్యోగుల డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పతకాలపై ప్రతి గడప గడప కి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ , త్రిపురారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు %ాది% రవి యాదవ్ , నల్గొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనుముల జై క్రిష్ణ ,పండు , సింగం శంకర్ ,వేణు ,బాలు సైదులు ,జాంగిర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**త్రిపురారం, సెప్టెంబర్ 16 మనం న్యూస్ :** మా మిత్రుడు మనోజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలకలు, పరీక్ష ప్యాడ్ లు, పెన్సిల్ రబ్బరు మొదలగునవి పంపిణీ చేసినారు. గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన మా మిత్రుడు మనోజ్ కుమార్ హైదరాబాదుల మణికొండ లో విద్యుత్ శాఖలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నాడు..తన పుట్టినరోజు ను పురస్కరించుకుని తాను 5000 రూపాయలు విరాళంగా ఇస్తూ మా ఊరు మాటూరు లోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పైన పేర్కొన్న వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. పాల్గొన్నవారు కలకొండ శివ, కలకొండ శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో పంచామృత అభిషేకాలు

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలోవేంచేసియున్న శ్రీవల్లి ,దేవసేన సమేత స్వామి వారికి మంగళవారం నాడు శ్రావణ మంగళవారం సందర్భంగా పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించినారు .పవిత్రమైన శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటే సంతానం లేని వారికి సంతానమును ప్రసాదించి ,వివాహం కాని వారికి వివాహాన్ని శీఘ్రముగా అనుగ్రహించే స్వామివారిగా భక్తులు స్వామివారిని ఆరాధ్య దైవము గా కొలుస్తారు. అభిషేక అనంతరం స్వామివారిని ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ నూతన వస్త్రములతో పాటు పుష్పములతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు .

## ఘనంగా అక్కిరాజు రజనీకాంత్ జన్మదిన వేడుకలు



**కోదాడ,సెప్టెంబర్ 12 మనం న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కిరాజు రజనీకాంత్ జన్మదిన వేడుకను కోదాడ పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి రజనీకాంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజనీకాంత్ పార్టీలో ఎంతో వినయతతో నిబద్ధతతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వంటిపులి వెంకటేష్,ఆవుదొడ్డి ధన మూర్తి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవేటి రామారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా కొండల్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోటేశ్వరరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం యాదగిరి,బసవయ్య,బాగ్దాద్,శేఖర్ రెడ్డి,ఖసిమ్ భాయ్,ధావల్,ముస్తఫా,ఆలేటి రాంబాబు,కంబాల ప్రసాద్,శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## 9 వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు

**– సంఘీభావం తెలిపిన మండల విద్యాధికారుల సంఘం నాయకులు**
**– మోకాళ్ళ పై నిలబడి నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు**



**నల్గొండ– సెప్టెంబర్ 12 (మనం న్యూస్ ):** సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు మంగళవారం 9 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా మండల విద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సమగ్ర శిక్షాలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగులగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని,మహిళ ఉద్యోగినులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 30%వెయిటేజీ కల్పించాలని,విధి నిర్వహణలో మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గురువరావు, కుకుట్ల నర్సింహా, సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాసు సంతోష్ కుమార్, భీమ్లానాయక్ టిపియుఎస్ రాష్ట్ర నాయకులు పోనుగోటి రవిందర్ రావు ,ఎస్సి,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కళ శ్రీనివాసరావు, ఇటికాల రమేష్ కుమార్,చౌటోజు శ్రీధర్,పగిడిపాటి ప్రవీణ్, చందపాక నాగరాజు, బొమ్మరబోయిన సైదులు,కేసాని లక్ష్మీ,కునుకుంట్ల కొండయ్య, ముచ్చపోతుల లక్ష్మీ,డి ధనలక్ష్మి,ప్రవళిక, ,కె బిచ్యా నాయక్,డి సైదులు,రవికుమార్,వెంకట క్రిష్ణ,మానస, రమణ,విజిత,కవిత, పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**గుండాల,** మండలంలోని సీతారాంపురం గ్రామ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ గోల్కొండ రాములు సీతారాంపురం గ్రామ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న మాధగోని వెంకటేశ్వర్లు



**మునుగోడు సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో 2 వ రోజు మాధగోని వెంకటేశ్వర్లు రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలాన్ని మున్సిపాలిటీ గా రెవెన్యూ డివిజన్ ను ప్రభుత్వం ప్రకటించేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మలిగా యాదయ్య, ఎంపల్ల చంద్రమౌళి, సీనియర్ మండల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో నెమలిపురి

**చింతలపాలెం, సెప్టెంబర్ 12 (మనం న్యూస్) :** చింతలపాలెం మండలంలో పులిచింతల ప్రాజెక్టు వల్ల ముంపుకి గురైన గ్రామం నెమలిపురి. ఈ గ్రామంలోని ప్రజలు కొంతమంది వేరే చోట ఉండటం వలన కొంతమంది కలిసి పులిచింతల ప్రాజెక్టు దగ్గర ఉన్న స్థలాన్ని కొనుక్కొని ఇల్లు నిర్మించుకొని ఉన్నారు. ప్రాంత గ్రామపంచాయతీ కావాలని అధికారులకు మొర పెట్టుకోగా నాలుగు సంవత్సరాల కింద గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీగా ఏర్పడి నాలుగు సంవత్సరాలు నిండిన ఆ గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే ఎటువంటి మౌలిక వసతులు ఇంతవరకు ప్రభుత్వం వారు ఏర్పరచలేదు. కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయం కానీ అంగన్వాడి స్కూల్ గాని గ్రామంలో రోడ్లు గాని మంచినీటి సౌకర్యం వంటి వసతులు లేక అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురవుతున్నారు. అధికారులు వస్తున్నారు చూస్తున్నారు వెళ్తున్నారు కానీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు అని అక్కడ ప్రజలు వాపోయారు.



# ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండేలా బ్యాంకర్స్ చర్యలు తీసుకోవాలి

**– జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి**

**భువనగిరి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండేలా బ్యాంకర్స్ చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్స్ ప్రత్యేక సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల నుండి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగివుండేలా చర్యలు తీసుకోవాలని, జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ఓపెన్ చేసి డిజిటల్ బ్యాంకింగ్ సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ఏర్పాటుతో ఇప్పటి వరకు బ్యాంక్ సేవలు పొందని అర్హులైన వారికి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేయాలని సూచించారు. జిల్లాలోని ఓటర్ల జాబితాలను అనుసరించి బ్యాంక్ ఖాతాలు లేనివారిని గుర్తించాలని తెలిపారు. ఈ నెలాఖరులోగా రైతు ఋణ మాఫీ నగదు లబ్దిదారులకు అందేలా చూడాలని, పంట ఋణాలు ఈ నెలాఖరులోగా రెన్యువల్ చేయాలని సూచించారు. వ్యవసాయశాఖకు సంబంధించి తిరస్కరించబడిన 383 మంది రైతులకు సంబంధించిన ఋణమాఫీ నగదు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు, బ్యాంకర్లకు సూచించారు. ఎస్.సి. కార్పోరేషన్ సంబంధించి గ్రౌండింగ్ చేయబడని 14 యూనిట్లను ఈ నెలాఖరులోగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి పి.ఎం.ఇ.డి.పి. కింద 53 మంది లబ్దిదారులకు ఋణాలు మంజూరు అయ్యాయని, వాటిలో 42 మార్జిన్ మనీ అందాల్సి వుందని, ఆ పనులు వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధికి సంబంధించి స్వయం సహాయక సంఘాలలో 1.06 శాతం మాత్రమే నిరర్థక అప్పుల కింద ఉన్నాయని, వీటిని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుతో బ్యాంకర్లకు రెన్యువల్స్ చేసే విధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి ఎం ఎస్ ఎం ఈ కింద లబ్దిదారులకు ఋణాలు అందచేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు రామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పరిశ్రమలు అధికారి శ్రీలక్ష్మి, ఎస్.సి. కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, మెప్మా పిడి రమేశ్, రిజర్వు బ్యాంక్ ప్రతినిధి విభన్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయకుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**చండూరు –సెప్టెంబర్ 12 (మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మంగళవారం ఘట్టుప్పల్ మండల కేంద్రంలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏపీ సీఎం . వైస్ జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు జగన్ ప్రభుత్వంపై వెతిరేక నినాదాలు చేశారు రెండు తెలుగు రాష్టలు అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందిఅన్నారు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి. ఎండీ పాషా.సీనియర్ నాయకులు గడ్డం కృష్ణయ్య.గట్టుప్పల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లా శంకరయ్య. వెల్మకన్య. గ్రామ శాఖ.అధ్యక్షుడు. పేటిగల. అంజయ్య. మండల ఉపద్యక్షులు సురపల్లి నర్సిమ్మా. మండల యూత్ అధ్యక్షుడు. బొల్లా శ్రీకాంత్. పెదగని రాములు.కొనం రాము.చింతకాయల రాజు.శంకర్. బద్దుల రవి.కంపె శ్రీశైలం. శిరస్సు సైదులు.బద్దుల వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య మహిళ పథకం ప్రారంభం





**దామరచర్ల సెప్టెంబర్ 12 (మనం న్యూస్ ) :**ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగ ప్రవేశ పెట్టిన "ఆరోగ్య మహిళ" పథకంను ప్రారంభించిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి గారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరు ప్రతి మంగళవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించి కోవాలని వారి కోసం ఇద్దరు ప్రత్యేక మహిళ వైద్యులని నియమించారని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అంగోత్ లలిత హాతిరామ్ నాయక్, దామరచర్ల ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాల లక్ష్మీ సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షుడు కొనకంచి సత్య నారాయణ, మాజీ ఉప సర్పంచ్ ఘనపురపు కృష్ణయ్య, వైద్యులు శిరీషా, ప్రియాంక, నశ్రీన్ సుల్తానా, నాగేశ్వరరావు, శ్రీనాథ్, %ూచీవీ%లు, ఆశా వర్కర్లు, తది తరులు పాల్గొన్నారు ఇట్టి అవ కాశాన్ని మండల మహిళా ఉద్యోగులు మహిళా సోదరీ మణులు సద్వినియోగం చేసుకోగలరు.

# మేరు సంఘం అధ్యక్షులుగా పుల్కం శేషయ్య



**మోత్కూర్:** మేరు సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ అధ్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం మేరు సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోల్కం శేషయ్య ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు పోల్కం శివ, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట్ల రాము కోశాధికారిగా తాడూరి వేణు కార్యదర్శి గా తాడూరి నరేందర్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మోత్కూర్ మేరు కులస్తులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని అన్నారు

# యువతకు టాస్క్ ఆధ్వర్యం లో నాలుగు రోజుల నైపుణ్య శిక్షణ శిబిరం

**చింతపల్లి సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** చింతపల్లి వెంకటేశ్వరనగర్(మాల్) లోని భారతి డిగ్రీ కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ స్కిల్స్ నాలెడ్జ్ ఆధ్వర్యం లో విద్యార్థులకు నైపుణ్య కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది . ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ స్కిల్స్ పైన మిస్టర్ భాస్కర్ బుగ్గ ప్రముఖ శిక్షకుల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. టాస్క్ లో రిజిస్టర్ చేయించుకున్న 60 మంది విద్యార్థులకు శిక్షణ పూర్తి చేసుకున్నవారికి భవిష్యత్ లో టాస్క్ ఆధ్వర్యం లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతాయని టాస్క్ క్లస్టర్ మేనేజర్ సుధీర్ నాయక్ తెలియజేయడం జరిగింది. లిప్రతి ఎంట్రెన్స్ పరీక్షలకు స్కిల్స్, నాలెడ్జ్ అవసరమని మరియు క్రమశిక్షనతో కూడిన విద్య నేర్చుకోవాలనిలి భారతి కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు గారు తెలియజేసినారు . డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని "కందే హీ%శీ%దు" బి.యస్సీ(యంపిసియస్) ఈ టాస్క్ ప్రోగ్రామ్ ద్వారా ఉద్యోగాలకు సంబంధించి అనేక స్కిల్స్ నేర్చుకున్నామని తన సంతోషాన్ని వ్యక్తం



చేసింది. మరో విద్యార్థిని "కొండొజూ సూచరిత " గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి టాస్క్ ప్రోగ్రామ్స్ మా భారతి కళాశాలలో నిర్వహించడం ద్వారా భవిష్యత్ పై భరోసా కలిగిందని " తన ఉద్దేశ్యాన్ని వ్యక్తపరిచింది. ఈ టాస్క్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు, వైస్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు డైరెక్టర్ ధనలక్ష్మి కంప్యూటర్ సైన్స్ య%శీ%. గిరి ప్రసాద్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ ట్రైనర్స్ జాన్ మార్క్, భాస్కర్ బుగ్గ గార్లను కళాశాల ఘనంగా సన్మానించారు.

# అధిక ధరలకు యూరియాని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు... ఏడిఏ నాగమణి

**వేములపల్లి :**వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార,ఆగ్రో రైతు కేంద్రాలతో పాటుఫర్టిలైజర్ షాపులను మంగళవారం ఏ డి ఏ నాగమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార ఆగ్రో రైతు కేంద్రాలలో రైతులకు కావలసిన యూరియా సరిపడ ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగామండల పరిధిలోని గల ఫర్టిలైజర్ షాపు యాజమాన్యులు రైతులకు యూరియా ను ఎంఆర్పి ధరలకే అందజేయాలనిఎక్కువ ధరలకు అమ్మితే షాపులు సీజ్ చేసి లైసెన్సు ను రద్దు చేయడంతో పాటుకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఏవో రుసేంద్రమని , ఏ ఈ ఓ లు నితిన్ నాయక్ ,సంతోష్, మాల్సురు, సీఈఓ రవీందర్ రావు, సైదులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కూసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి.



**మునుగోడు సెప్టెంబర్ 12(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమెట్ల అనసూయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం పంపించాడు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపర్తి సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో. వీరమల్ల కాశయ్య, చింతల శీను, బోయపర్తి సైదులు, వీరమల్ల గోపాల్, జీడిమెట్ల సైదులు, బూస నరసింహ, జీడిమెట్ల వెంకటేష్, కోమ్ము సైదులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** రాష్ట్రంలోని ప్రతీ మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.చింతపల్లి మండల కేంద్రంలోని పీహెచ్ సీ అస్పత్రిలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆరోగ్య మహిళా పథకం ద్వారా పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానల్లో ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 57 ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే అనేక రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించనున్నట్లు వెల్లడించారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం జరుగుతుందన్నారు. అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్, ఐరన్‌లోపంతో పాటు విటమిన్ బీ12, విటమిన్ డీ పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు, మెనోపాజ్ దశకు సంబంధించి పరీక్షలు చేసి, అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతోపాటు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.నెలసరి, సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి, వైద్యంతోపాటు అవగాహన కల్పించడం, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయడం సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి, అవగాహన కల్పించడం, అవసరమైన వారికి వైద్యం అందించడం.బరువు నియంత్రణ, యోగా, వ్యాయామంపై అవగాహన కల్పించడం వంటి ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించడంతో పాటు అవసరమైన ఔషధాలను సైతం ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ ఆరోగ్య మహిళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్, ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతి రెడ్డి,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు, మహిళా సర్పంచ్లు రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,రమావత్ సుజాత కొండల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు ఈరటి మల్లేష్, రాటకొండ నరేంద్ర ప్రసాద్,దండేటికార్ మోహన్, దండేటికార్ ప్రసాద్, బిచ్చనాయక్ చింతకుంట్ల విజయ్, కుంభం శ్రీశైలం గౌడ్,వాంకుడావత్ బాల్ సింగ్,గుండెబోయిన శ్రీశైలం,చందర్ నాయక్, అంగోతు రవి, వింజమూరి కృష్ణయ్య, గోవింద్ శాంతయ్య ,యం.డి ఖాలేద్,ఉప్పల యాదయ్య, గంటెల ఆంజనేయులు,డి రాములు,ఆలంపల్లి వెంకటయ్య,ఎర్ర వెంకటయ్య,దాచెపల్లి మధు,సిమర్ల శ్రీను యాదవ్,మాచర్ల శ్రీశైలం ,ఆరెకంటి మురళి, మొరుపోజు రాజు,వలమోని వెంకటయ్య,మునగాల అశోక్,డిప్యూటీ డి.యం.హెచ్ ఓ,డాక్టర్ శ్రీదేవి,యం.పి.డి.ఓ రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు



**భువనగిరి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి – హిందూ జ్ఞాన వేదిక – త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా మంగళవారం పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణాష్టమి నుండి మంగళవారం వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల సన్నాయిలతో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల భువనగిరి పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డ్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి రవికుమార్ శ్రీవాణి, 19వ వార్డు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, 20వ వార్డు కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్, కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ చామ రవీందర్, మరియు రాఘవేందర్, తోట భాను, మరియు రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## కిషోరబాలికలకు పోషక ఆహారల పై అవగాహన



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్ ):** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల కేంద్రం లోని కస్తూరిబా స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న కిశోర బాలికలకు ఐసిడిఎస్ సూపర్.వైజర్ నాగమణి పోషకాహారాలపై అవగాహణ కల్పించినారు.అనంతరం ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు ఏఎన్ఎం జానకి చేత రక్త పరీక్షలు నిర్వహించినారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాతూ హిమోగ్లోబిన్ శాతం పర్సంటేజ్ పెరగాలంటే పిల్లలు సమతుల్ ఆహారం తీసుకోవాలని వివరించారు. తదుపరి బేటీ బచావో బేటి పడావో కార్యక్రమాలు నిర్వహించి ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఆడపిల్లలను హింసకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఆడపిల్లలు చదువుపై శ్రద్ధ చూపుతూ తనను తాను రక్షించుకోవడానికి శారీరకంగా మానసికంగా ఎదగాలని తెలిపారు.ఎవరైనా ఇబ్బందులకు గురినప్పుడు డైయల్ 100. 181. 1098 నెంబర్లకు కాల్ చేసి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ టీచర్స్ సుశీల,సరిత, లీలకుమారి, అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ, శోభ,రమాదేవి,మనమ్మ,రేణుక, ఏఎన్ఎం జానకి,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికింది బక్కయ్య కుటుంబానికి అండగా ఉంటాము ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**దామరచర్ల సెప్టెంబర్ 12 ( మనం న్యూస్ ) :** దామరచర్ల మండలం తాళ్ళవీరప్పగూడెం గ్రామ ఎంపీటీసి రాయికింది సైదులు గౌడ్ గారి సోదరుడు రాయికింది బక్కయ్య గౌడ్ గారు అనారోగ్యం తో ఈరోజు మరణించారు విషయం తెలుసుకున్న శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు గారు తాళ్లవీరప్పగూడెం చేరుకొని బక్కయ్య గారి పార్థివదేహా నికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం తెలిపారు అనంతరం రాయికింది సైదులుకు మరియు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు వారి వెంట మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి ఎంపీటీసీ సోము సైదిరెడ్డి బాల సత్యనారాయణ గ్రామ సర్పంచ్ బాల సుజాత శ్రీనివాసరావు మరియు కొనకంచి నర్సయ్య గోపాల్రావు గ్రామ పార్టీ అధ్యక్షులు రాయికింది నారాయణ నల్లబిది సైదయ్య %దీ=ూ% నాయకులు గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



**చింతపల్లి సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** సమాన పనికి సమాన వేతనం అందించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చల్లం పాండురంగారావు డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా రెండవ రోజు అంగన్వాడి యూనియన్ వారికి పాండురంగారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ గ్రామాలలో వారు నిర్వహిస్తున్న సేవకు సమానంగా సమాన వేతనం ఇవ్వాలని వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలనీ డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడి టీచర్లను బిఎల్ఓ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం తక్షణమే వారి డిమాండ్ ను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అంగన్వాడి వర్కర్స్ జిల్లా కార్యదర్శి సుమతమ్మ జిల్లా సమితి సభ్యురాలు బక్కమ్మ శోభ యాదమ్మ భారతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**చండూరు ాసెప్టెంబర్ 12 (మనం న్యూస్ ):**చండూరు, పట్టణ, మరియు మండల%శీ% లోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి-రవి, చండూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోడి వెంకన్న, చండూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, చొప్పరి దశరథ, జక్కలి శ్రీను, దామర యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లను స్వాధీన పరుచుకున్న సిడిపిఓ

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 12 మనం న్యూస్):** సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకాధికారిణి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అనుముల మహిళా మరియు జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నల్గొండ జిల్లా చరవాణి ఆదేశానుసారం అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు మరియు మినీ అంగన్వాడీ టీచర్లకు తెలియజేయునది ఏమనగా తేదీ: 11.09.2023 నుండి మీరు సమ్మెకు వెళు న్నట్లుగా నోటీసు ఇచ్చి ఉన్నారు. కావున తేదీ:11.09.2023 నుండి మీరు సమ్మెకు వెళు చున్న కారణంగా మీ ఆధ్వర్యంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన తాళాలు మీ సూపర్వైజర్/ వివో ఏ/పంచాయితీ సెక్రటరీ/కరోబార్ కుఅప్పగించి వెళ్లవలసిందిగా ఆదేశించనైనది. ఫైలాన్ లో నాలుగు అంగన్వాడి కేంద్రాలను అంగన్వాడి సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్ వెంకాయమ్మ గౌస్య బేగం వార్డ్ ఆఫీసర్లు నిరంజన్ తదితరులు స్వాధీనం చేసుకున్నారు.



# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి..!

## – మున్సిపల్ చైర్మన్ భార్గవ్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 12 (మనం న్యూస్) :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ,ట్రాస్మా డివిజన్ అధ్యక్షులు కందాల శ్రీనివాస చారి, ట్రష్మా పట్టణ అధ్యక్షులు కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, టిజి యుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్ నాయక్, స్థానిక కౌన్సిలర్ రవినాయక్, ఉదయ్ భాస్కర్ తో కలసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించి ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థులు శారీరక,మానసిక వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాటానికి, మంచి క్రమశిక్షణా అలవరచుకోవడం కోసం క్రీడలు ఎంతో దోహపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రత్నం, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, జనార్ధన్ రెడ్డి, శోభన్, శోభా రాణి తదితులున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని తప్పుదోవ పట్టించే బిజెపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పి కొట్టండి

## – సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు

**వలిగొండ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్):** నాడు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల పీడనకు వ్యతిరేకంగా దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల గొడవగా సృష్టించే బిజెపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల విధానాలకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి మత ఉన్మాద ఆలోచనతో హిందూ ముస్లింల గొడవగా సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందని బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10 నుండి 17 వరకు జరుగు సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణలో సాగిన మహోత్తర సాయుధ పోరాటానికి బిజెపికి ఎలాంటి సంబంధం లేదని నాడు దొరల పీడన దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మహోత్తర పోరాటం కొనసాగిందని నాడు ఆ పోరాటంలో కులం మతం ప్రాంతం సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు పోరాడి నైజాం రజాకార్ల దొరల దోపిడీదారుల నుండి విముక్తి పొందారని అలాంటి పోరాటాన్ని వక్రీకరించి మతోన్మాద విధానాలకు అనుకూలంగా మలుచుకునే కుట్రలను చేస్తుందని విమర్శించారు నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు మరింత ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కలుకూరి రామచందర్, కూర శ్రీనివాస్ పాల్గొనగా జెండావిష్కరణ సీనియర్ నాయకులు దండం నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి వ్యవహరించగా సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, కర్ణ కంటి యాదయ్య, గాజుల ఆంజనేయులు, దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు వెలమకన్నె బాలరాజు, మెట్టు రవీందర్ రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, బొడ్డుపల్లి బిక్షపతి, మండల నాయకులు దొడ్డి బిక్షపతి, సిర్పంగి శ్రీరాములు, వేముల నాగరాజు, రాధారపు మల్లేశం, దేశపాక రవి పాల్గొన్నారు.




## నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని ధర్నా

**నాంపల్లి :** నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలనిలిచేసేవరకు ఉద్యమం ఆగదులి ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాంపల్లి మండల రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ తక్షణమే ప్రకటించాలని అధికార ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ఉంటే నాంపల్లి మండల రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడాలని రేపు నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరవధిక దీక్షలకు మద్దతుగా కూర్చుని వాళ్ళ అభిప్రాయాన్ని తెలపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజల ముందుకు ఎ మొహం పెట్టుకొని వస్తారు వాళ్లే తెలుసుకోవాలని అన్నారు లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, గుమ్మడి రవీందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బుషిపాక నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పన్నాల మల్లయ్య, పెరుమల్ల రాజు, జి యాదగిరి, ఎం శివ గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రదోషకాల పూజ







**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 12, (మనం న్యూస్ ):** అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం నాడు ప్రదోషకాలంలో నందీశ్వర స్వామి వారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించినారు . ఆలయ అర్చకులు స్వామివారికి పాలు, పెరుగు ,నెయ్యి ,తేనె ,చక్కెర మొదలగు పంచామృతాలతో ,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసినారు .అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కండక్టర్ మృతి

**చింతపల్లి సెప్టెంబర్ 12 (మనం న్యూస్):**



గుండెపోటుతో విధి నిర్వహణలో పనిచేస్తున్న కండక్టర్ మృతి చెందిన ఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో వ ు ం గ ళ వా ర ం చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..... నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం బడాయి గడ్డకు చెందిన నల్ల నారాయణ (45) దేవరకొండ డిపో నుంచి ఆర్టీసీ బస్సు హైదరాబాదుకు వెళ్లి తిరిగి వస్తుండగా చింతపల్లి మండలం వెంకటంపేట్ గేటుకు చేరుకోగానే విధుల్లో ఉన్న నారాయణకు గుండెపోటు రావడం జరిగింది. ఆర్టీసీ డ్రైవర్, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమనించి చికిత్స నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా నారాయణ తుది శ్వాస విడిచారు.